# సోషల్ స్టడీస్

మా హైస్కూలులోని యస్. యస్. యల్. సి. విద్యార్థులమంతా పబ్లిక్ పరీక్షలకు బందరు వెళ్ళవలసిన ఖర్మం పట్టింది. నేనొకరోజు ముందుగానే బయలేరి రామానాయుడుపేటలో ఎరుగున్న వెంకాయమ్మ బామ్మగారింటికెళ్లాను. ఆవిడ నన్ను చూడగానే ఎంతో ఆప్యాయంగా లోపలకు తీసుకెళ్ళింది. సుమారు అరవైయ్యేళ్లుంటాయి. అయినా ఆవిడ బాగాబలంగానే వుంది. నెత్తిమీదున్న ఆ ముసుగును చూచిన వాళ్ళకి విధవ అని వేరే చెప్పక్కరేదు. క్షేమ సమాచారాలన్నీ అయాయి. వీధిగది ఖాళీగానే వుంది. దాంట్లో చదువుకోవచ్చును. మరేం సిగ్గుపడమాకేంబాబూ అందినవ్వుతూ.

మొదటిరోజున ఇంగ్లీషు రెండు పేపర్లూ అయిపోయాయి. అవాళ రాత్రి సోషల్ స్టడీస్ చదువుదామని పుస్తకం తీశాడు. బామ్మగారు కూడా గదిగుమ్మానికెదురుగుండా మంచంమీద కూర్చున్నారు. ఇక నేను "తుండము నేకదంతమును" అని ప్రార్థన మొదలెట్టాను. ఏంనాయనా నీకు భగవద్భక్తి కూడా వుందా అని అడిగిందావిడ నవ్వుతూ "అయ్యో, పరీక్షల్లోనే దేవుడిమీద ఎక్కువభక్తి వుండాలండీ బామ్మగారూ" అనేశాను గబుక్కున. ఆవిడ నవ్వి ఊరుకొంది.

ఇక నేను గట్టిగా చదవటం మొదలెట్టాను. "కందుకూరి వీరేశలింగం పంతులుగారు వీరు 1848 వ సంవత్సరములో జన్మించిరి. శ్రీ పంతులుగారు సంఘ సంస్కరణమునకును, విద్యాభివృద్ధికిని చేసిన సేవ వర్ణింప వలవికాదు. వీరు 1910 వ సంవత్సరములో నిర్యాణ మొందిరి". చదువుతున్న పాఠాన్ని ఆపి ఒకసారి బామ్మగారివంక చూశాను. ఆవిడ కళ్లవెంట నీళ్ళు కారుతున్నాయి.

"ఏమండీ బామ్మగారూ కళ్లల్లోఏమన్నా పడిందా" అని అడిగాను.

"అబ్బే వూరికే కారుతున్నా" యంది కళ్ళు తుడుచుకుంటూ. కానీ యీసారి బాగా కారుతున్నాయి. ఈసారావిణ్ణి మళ్ళీ అడిగాను. ఆవిడకు అసలు విషయం చెప్పక తప్పిందికాదు. సరిగా 1910 వ సంవత్సరంలో ఆవిడపెళ్లింత్తో ముచ్చటగా జరిగిందట, తల్చుకుంటుంటే యిప్పు డేడుపొస్తోందిట. అయినా 'ఎక్కెక్కిక్రితమో శుభమంటూ పెళ్ళి జరుగుతే యీవిడగారు యిప్పుడేడుస్తుందేవిట్రా దేవుడా' అనుకున్నాను.

నేను మళ్లీ పాఠంలోకి దిగాను. "గాంధీ మహాత్ముని నాయకత్వమున దౌర్జన్యరహిత సహాయ నిరాకరణోద్యమము ప్రారంభమయ్యెను. ఇది అపూర్వవిధానము. అన్ని మతములవారు కలసి బ్రిటిషుప్రభుత్వ శాసనములను ధిక్కరించి జైలుశిక్ష ననుభవించిరి" మళ్లీ ఏం కొంపమునిగిందోనని బామ్మగారివంక చూసేసరికి నిజంగానే అనుకున్నంత పనీ అయింది. కళ్లు రెండు జ్యోతుల్లా వున్నాయి. కళ్లవెంట జలపాతాల్లా నీళ్లు కారుతున్నాయి. నాకు వంటినిండా చెమట్లు పోసేశాయి. ఎట్లాగో ధైర్యంచేసి బామ్మగారూ మళ్లీ ఏం గుర్తుకొచ్చిందీ. పెద్దవారు కదా మీరుకూడా జరిగిపోయినవాటిని గూర్చి అట్లా ఏడుస్తే ఎట్లా చెప్పండి" అన్నాను వచ్చేకోపాన్నీ, నవ్వునూ ఆపుకుంటూ.

## గురజాడ వేణు

"ఎట్లా మర్చిపోను నాయనా, సరిగా నీవిప్పుడు చదివింది జరిగినప్పుడే మీ తాతగారు కూడా ఆ తాతగారి వెంట వెళ్లేసరికి వదుం మీద కాల్పువడ్డించేశారా ఎజుట్టోళ్ళి వాళ్లు. తల్చుకుంటే ఆ దెబ్బలు యిప్పుడు కూడా కళ్లముందు కన్పిస్తున్నాయి." అని కాస్సేపు ఏడ్చి ఒకసారి మొఖము కళ్ళూ తుడిచేసుకొంది. ఆవిడ జ్ఞాపకశక్తికి నాకాశ్చర్యమేసింది.

నాకు గట్టిగా చదువుతేగాని అర్థమైచావదు. ఇంకెక్కడైనా చదువుకుందామా అనుకుంటే దగ్గర్లో నన్నెరుగున్నవాళ్లెవరూ లేరు. ఇట్లా కొంచెంసేపాలోచించి బామ్మగారివంక చూసేసరికి అట్లాగే కూచునివుంది మట్టిబొమ్మలా మంచంమీద. మధ్య పేజీలేవీ చదవకుండానే చివర పేజీ తీసేశాను. ఇక అయిపోవచ్చింది కదా అని యింకో గట్టిగా చదవటం మొదలెట్టాను. కానీ యీసారి చదివేది పెళ్ళిళ్ళు, దెబ్బలు గుర్తు తెచ్చేదికాదు. మంచిదే తీశాను. ఆ పాఠంపేరు "స్వరాజ్యసిద్ధి." "ఇంగ్లీషువారు 1947 వ సంవత్సరములో ఇండియన్ ఇండిపెండెన్సుయాక్టు చేసి 15-8-1947 న ఇండియాకు స్వాతంత్ర్యము నిచ్చిరి." అని ముగింపకముందే బామ్మగారు మంచంమీదనుంచిలేచి "ఓరి దేముడో, ఓరిదేముడో, నా ప్రాణనాథుడినేంచేశావురో, నన్నెందుకుంచావురో" అని శోకాలు పెడుతూ గంతు లెయ్యడం మొదలెట్టింది. చుట్టుప్రక్కల వున్నవాళ్లంతా పరుగెత్తుకొచ్చే సరికి నాకు గుండె ఆగిపోయినంత పనైంది. వాళ్లంతా బామ్మగార్ని ఓదార్చి అసలు సంగతి అడిగితే ఆవిడిలా చెప్పింది: సరిగా 1947 వ సంవత్సరం ఆగష్టు 15 వ తేదీన ఆవిడగారి భర్త చనిపోయాట్ట. అదీ అసలు విషయం. నేను శుభమూ అని "స్వరాజ్యసిద్ధి" అనే పాఠం చదువుతే యీ ముసలాడకి చావు సంగతి గుర్తుకొచ్చింది. ఇంక నేనా యింట్లో వుండదలచుకోలేదు. తెల్లవారిన తర్వాత సామానుకొం హోటల్లోకి మార్చేశాను. వెంకాయమ్మగారి జ్ఞాపకశక్తివి చూస్తే నాకిప్పటికీ ఆశ్చర్యంగానే వుంది. ఇంతకూ యిదంతా ఆ "సోషల్ స్టడీస్" మూలంగా వచ్చిందని అప్పుడప్పుడు నాలో నేనే నవ్వుకుంటూంటాను. మరచానం డోయ్ నేను మాత్రం సోషల్ స్టడీస్ పరీక్ష బాగానే వ్రాశాను. ★


FZY-38 TEL



Zam-Buk

జామ్-బక్

పుండ్లను, వ్రణములను, విషగాయములను త్వరలో మాన్పును.

అమూల్య మగుణములన్నిటితో గూడిన జామ్-బక్, ప్రపంచమందలికెల్లా అత్యుత్తమ చర్మరోగ నివారిణి. జామ్-బక్ యొక్క కమన నారియైన అంటు నిరోధక చర్మ గాయములనుండి విషమును నిర్మూలించి మంటను తగ్గించును మరియు రసికారుటను ఆపును.

జామ్-బక్ ఇతర చర్మ వ్యాధులన్నిటికిన్ని గాయములకు కూడ అద్భుత నివారిణి



అంతట గ్రొత్త డబ్బాతో గ్యారంటీ చేయబడినది అన్ని మందుల షాపులందునూ దొరకును.

సోల్ ఏజెంట్లు దాదా & కంపెనీ, 66, సైనప్ప నాయకన్ వీధి, మద్రాసు.